## కాంగ్రెస్ నాయకులు జమీల్ ఖురేషిని పరామర్శించిన మాజీ మంత్రి చంద్రశేఖర్



సంగారెడ్డి జిల్లా ,నవంబర్19(వుదయం ప్రతినిధి): జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు జమీల్ ఖురేషి తండ్రి సర్దార్ ఖురేషి స్వర్గస్తులయ్యారనే వార్త తెలిసుకొని సోమవారం రాత్రి మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ వారి నివాసానికి వెళ్లి వారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కండెం నర్సింహులు, ఖాజా మీయ, శాఖీర్ అలీ, వంశీ రాజ్, ఇస్మాయిల్, హాజీ , ఖదీర్ తదితరులు ఉన్నారు.

## సయ్యద్ మాసూద్ హుస్సేన్ ను పరామర్శించిన మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్



జహీరాబాద్ ,నవంబర్19(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని మోమిన్ మహిలాకు చెందిన సయ్యద్ మాసూద్ హుస్సేన్ ( షాకి ఓస్థాద్ ) గత రెండు రోజుల నుండి సన్ రోహి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్నీ తెలుసుకొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మంగళవారం ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం సన్ రోహి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మహమ్మద్ మజర్, బిజీ సందీప్, అక్రమ్, మొహమ్మద్ సమీ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్



మెదక్, ( 2024 నవంబర్ 19 వుదయం ప్రతినిధి : అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల బాలయ్య తెలిపారు. నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మంగళవారం రోజున బాధిత కుటుంబాలైన సంగు బాల్ రాజు 60 వేలు, జలమంద రాజుకు 44 వేల చొప్పున ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, లింగస్వామి, సురేష్, హృషికేష్, దుర్గయ్య, కుమార్, ప్రకాష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధికై సహకార సంఘాలు ఎంతో ఉపయోగం



మెదక్, ( 2024 నవంబర్ 19 వుదయం ప్రతినిధి : స్వయం ఉపాధి కోసం సహకార సంఘాలు ఎంతో ఉపయోగపడుతాయని పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బాజే కవితకు గొర్ల పెంపకంపై రుణం మంజూరు కాగా మంగళవారం రోజున ఆయన చేతులమీదుగా రుణ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్ల పెంపకం కై దరఖాస్తు చేయగా 5 లక్షల యాభై తొమ్మిది వేలు రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు స్వయం ఉపాధికి రుణం పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మహేష్ తదితరులు ఉన్నారు.

# ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలి

**శ్రీ మధన నంద సరస్వతి పీఠదిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి పిలుపు.**





సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక జహీరాబాద్ (నవంబర్ 19)సంఘాలకు అతీతంగా ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు బ్రాహ్మణులందరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మించే శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణలో వైదిక, వైదికతర బ్రాహ్మణులకు అనుగ్రహ భాషణం అందించే కార్యక్రమానికి శ్రీ మధన నంద సరస్వతి పీఠదిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి మాట్లాడుతూ.... జనవరి 19వ తేది నుండి నాలుగు రోజుల పాటు న్యాల్కల్ మండలం రేజింతల్ లోని శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో తన ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే కోటి రుద్ర పారాయణం, లక్ష మోదక హోవనం కార్యక్రమానికి చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం లోక కల్యాణర్థం జరుపుతున్నట్లు వివరించారు. అదే విధంగా ఈ నెల 24న సంగారెడ్డి జిల్లా కేంద్రం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగే అష్టోత్తర శత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను, మాతృ, పితృ వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సంఘాలు ఎన్ని ఉన్నా ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరు ఐక్యంగా కృషి చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమం లొ వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సర్వేలో పాల్గొనని ఎన్యూమారేటర్ల పై కఠిన చర్యలు తప్పవు,

- ఇంటింటి సర్వే పురోగతిపై సమీక్ష,
- నిర్ణీత గడువులోగా త్వరిత గతిన సర్వే ని పూర్తి చేయాలి,
- డాటా ఎంట్రీ కి అవసరమైన కేంద్రాలను గుర్తించాలి,
- ఐదు రోజుల్లోగా సర్వేను పూర్తి చేయాలి,
- సరైన యాక్షన్ ప్లాన్ తో సర్వేను పూర్తి చేయాలి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి)సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనని ఎన్యూమారేటర్ల పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారుమంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు, సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్స్ ,తహసీల్దార్లు ,ఎంపీడీలు తో కలిసి జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మండలాలు వారిగా సర్వే జరుగుతున్న తీరును అధికారుల నుండి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %ాా% సమగ్ర కుటుంబ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా ఎన్యూమారేటర్ల వారీగా సరైన ప్రణాళికలతో సర్వేను పూర్తి చేయాలనీ సూచించారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎన్యుమరేటర్లతో సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పారదర్శకమైన సమాచారాన్ని సర్వేలో నిక్షిప్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సందేహాలున్నా ప్రత్యేక అధికారులు, ఎన్యూమరేటర్లు తన దృష్టికి తేవాలని అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు.. సర్వేలో పాల్గొనని ఎన్యూమరేటర్లు పై కఠిన చర్యలు తప్పవు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతు అధికారులు, ఎన్యూమరేటర్లు, పరస్పరం సహకారంతో సర్వే పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్ ను ఉపయోగించాలని ఎన్యుమరేటర్ లకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. ఇంటి యజమానులు ఇచ్చిన సమాచారాన్ని సర్వేలో నిక్షిప్తం చేయాలని, ఆ విధంగా ఎన్యుమరేటర్లకు తెలియజేయాలన్నారు. ఐదు రోజుల్లోగా సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డాటా ఎంట్రీ కొరకు అవసరమైన ఆపరేటర్లను కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలని ఎన్యుమరేషన్ బ్లాక్ ఒకటి చొప్పున ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, డాటా ఎంట్రీ కొరకు ఇంటర్నెట్ సదుపాయం ఉన్న కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని అందుకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డాటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించేందుకు సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలియజేశారు. నిబద్దత తో పని చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలతో అభినందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు,

**ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం,**

**జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్,**

**డిసెంబర్ -7 దాకా జిల్లావ్యాప్తంగా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు,**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి)ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు, ఈ నెల 19 నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని 04 మున్సిపాలిటీలు, 20 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్కిల్ డెవలప్మెంట్ పై నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలతో పాటు, 20 మండలాల్లోని మండలానికి మూడు గ్రామాల చొప్పున ఎంపిక చేసిన మేజర్ గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై కళాకారులు ప్రజలకు వివరించి, ప్రచారం చేయనున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను తెలంగాణ సంస్కృతిక కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కళాకారులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కళాజాత బృందాన్ని సూచించారు. జిల్లాలోని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకునేందుకు ఇదిఒక మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాజాత బృందం సభ్యులు భాస్కర్, శివ, జెల్లి కృష్ణ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ప్రశంసనీయం



శంకరపట్నం ,నవంబర్19(వుదయం ప్రతినిధి): ప్రపంచంలోకెల్లా మన దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పలు కార్యక్రమాలు తీసుకొని ఆదర్శవంతమైన విధానాలు నెరవేర్చిందని మాజీ జెడ్పిటిసి, టిపిసిసి కార్యవర్గ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి ని జరుపుకున్నారు.

ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మహిళ ప్రధానిగా ఎదిగిన కీర్తనలు ప్రపంచానికే ఆదర్శం అంతగా ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ మాట్లాడుతూ దేశాన్ని శక్తివంతంగా ఇందిరాగాంధీ తీర్చిదిద్దిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నంది పురస్కారానికి ఎన్నికైన మద్దూరు గోవర్ధన్ రెడ్డి



అలంపూర్ నవంబర్19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం కేంద్రానికి చెందిన మద్దూరు గోవర్ధన్ రెడ్డి సామాజిక సేవా విభాగంలో నంది అవార్డుకు ఎంపికయ్యారు. నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని ఉన్నత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అక్రమ ఇసుక, అక్రమ మట్టి దందాలకు అడ్డుకట్ట వేస్తూ సహజ వనరుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ సమస్యలతో తన దగ్గరికి వచ్చిన వారికి అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న వారికి నిత్యవసర వస్తువులు, ఆర్థిక సాయం అందజేస్తూ సామాజిక సేవలో ముందుకెళ్తున్న మద్దూరు గోవర్ధన్ రెడ్డి సేవలను గుర్తించిన జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిధిగా ఆహ్వానిస్తూ నంది అవార్డుతో సత్కరించబోతున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మానవత్వం ఉన్న వ్యక్తులుగా సమాజానికి మన వంతు బాధ్యతగా ఏం చేస్తున్నాం అని ఆలోచిస్తూ సమస్యల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## వాహనదారుల ఇబ్బందులకు చెక్

- వెనక్కి జరిగిన కూరగాయ వ్యాపారులు
- మాజీ సర్పంచ్ మాదా లావణ్య శ్రీనివాస్ చొరవ
- విశాల రోడ్లు మాదాతోనే సాధ్యం





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణ ప్రధాన రహదారి గాంధీ బొమ్మ కూడలిలో కూరగాయల వ్యాపారులు రోడ్లపై క్రయవిక్రయాలు జరపడం వాహన చోదకులకు ఇబ్బందిగా పరిణమించింది.సాయంత్రం సమయంలో వినియోగదారులు,వాహనదారుల వాహనాలు ట్రాఫిక్ ఇబ్బందులకు గురయ్యారు.దీంతో ప్రజల ఇబ్బందులు గ్రహించిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శ్రీనివాస్ వ్యాపారులతో సమావేశమై పలు సూచనలు చేశారు.తక్షణమే రోడ్లపై నుంచి వెనకకు జరిగి షెడ్లు నిర్మించుకోవాలని సూచించారు.వెనువెంటనే 20 అడుగుల వెనక్కి జరిగి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.దీంతో మసీద్ సెంటర్ కూడలి విశాలంగా మారింది.

వాహన చోదకులు,ప్రజలు మాదాకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.గతంలో సర్పంచ్ గా ఉన్న సమయంలో రోడ్ల వెడల్పు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు.మాజీ సర్పంచ్ మాదా లావణ్య శ్రీనివాస్ తోనే విశాలమైన రోడ్లు,అభివృద్ధి పనులు సాధ్యమని అంటున్నారు.ఏది ఏమైనా మార్కెట్ కూడలిలో వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోవడం సంతోషకరమైన విషయం.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.